క్లుప్తంగా

కల్యాణ మండపం నిర్మాణానికి విరాళం

నడిగూడెం : మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామస్వామి ఆలయానికి అనుబంధంగా చేపట్టిన కల్యాణ మండపం నిర్మాణానికి ఎన్‌టీఆర్ జిల్లా చందాపురం గ్రామానికి చెందిన బోనాల వెంకట సత్యనారాయణ, నాగలక్ష్మి దంపతులు శనివారం ఆలయ కమిటీ చైర్మన్ భవురిశెట్టి వెంకటరత్నంనకు రూ.28 వేలు విరాళం అందజేశారు. ఆలయ కమిటీ కార్యదర్శి కొండ వెంకటసత్యనారాయణ, కోశాధికారి వందనపు సూరిబాబు, గజ్జి అప్పారావు, కొండా దుర్గారావు, పూజారి వరదాచార్యులు పాల్గొన్నారు.

సాయిబాబా మందిరానికి రూ.15 వేలు అందజేత

నడిగూడెం : మండల కేంద్రంలోని శ్రీ షిర్డీ సాయిబాబా మందిరానికి శనివారం నిర్వహించిన కార్యక్రమంలో దివంగత మాడుగుల రవీంద్రనాథ్ జ్ఞాపకార్థం ఆయన భార్య సుజాత, కుటుంబ సభ్యులు రూ.15 వేలు ఆలయ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా దాతను కమిటీ సభ్యులు అభినందించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు రేపాల పురుషోత్తం, కార్యదర్శి ఎంవీ రమణారావు, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ ప్రారంభోత్సవానికి రావాలని ఆహ్వానం



మహారాష్ట్రలోని పోరాఘడ్‌లో కిషన్ రాథోడ్‌ను ఆహ్వానిస్తున్న బాలాజీ నాయక్

మఠంపల్లి : మండలంలోని గుర్రంబోడుతండాలో నిర్మించిన శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ దేవాలయం ప్రారంభోత్సవానికి రావాలని మహారాష్ట్ర బంజారా సమాజ్ ఇన్‌చార్జ్ కిషన్ రాథోడ్‌ను, బంజారా సేవా భూమి చీఫ్ ఎడిటర్ శంకర్‌ఆడేను ఆహ్వానించినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు, హైకోర్టు అడ్వకేట్ ఇస్లావత్ బాలాజీనాయక్ తెలిపారు. శనివారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. మహారాష్ట్రలోని పోరాఘడ్‌కు వెళ్లి వారిని ఆహ్వానించిన వారిలో తనతో పాటు బహుజన రాజ్యం పార్టీ జాతీయ అధ్యక్షుడు రామావత్ లాలూరాథోడ్, ఆలిండియా బంజారా జాయింట్ యాక్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి అంబూరాథోడ్ తదితరులున్నట్లు తెలిపారు.

బోరు బావిని పూడ్చాలి

హుజూర్‌నగర్ : పట్టణంలోని 18 వార్డులో ఉపయోగంలో లేని బోరుబావి ప్రమాదకరంగా ఉందని, వెంటే పూడ్చాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. శనివారం ఆబోరు బావిని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాలనీలో చిన్న పిల్లలు ఆడుకుంటూ వెళ్లి బోరు బావిలో పడే ప్రమాదం ఉందని, కావున బోరు బావిని వెంటనే పూడ్చాలని వారు కోరారు. కార్యక్రమంలో నాయకులు అజీజ్ పాషా, జక్కులు మల్లయ్య, సుబ్బరాజు, మట్టయ్య, సైదులు, నవీన్, సరస్వతి, భవాని, లక్ష్మి, జ్యోతి, గోపి, నవీన్, కనకారావు, శివ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పేదల పెన్నిధి మంత్రి ఉత్తమ్



మంత్రి ఉత్తమ్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

హుజూర్‌నగర్ : మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేదల పెన్నిధి అని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్ అన్నారు. రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టిన మంత్రి ఉత్తమ్ చిత్రపటానికి శనివారం పట్టణంలోని 14 వార్డులో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలకు సన్నబియ్యం ఇచ్చేందుకు కృషి చేసిన మంత్రి ఉత్తమ్ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కోలపుడి యోహాన్, దుగ్గి సైదులు, కాంతయ్య, ప్రవీణ్, నరేష్, నిఖిల్, బాబు, నరేష్, గోపి, జగదీష్, ఇస్మాయిల్, లడ్డు, ఏసు, వీరబాబు, సైదులు, గణేష్, అశోక్ తదితరులు ఉన్నారు.

గిట్టుబాటు ధర కల్పించాలి

హుజూర్‌నగర్‌రూరల్ : పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని మాజీ జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని వేపలసింగారంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆయకట్టులో సగానికి పైగా వరి కోతలు పూర్తి కావొస్తున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో మిల్లర్లు రైతులను అడ్డగోలుగా దోచుకుంటున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా కొనుగోలు కేంద్రాలను ఏ ర్పా టు చేయాలని కోరారు. మాజీ సర్పంచ్ అన్నెం శిరీషాకొండారెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ మండల నాయకులు సరెడ్డి భాస్కర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, హరిలీలబ్రహ్మారెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు అందజేత

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లో అనారోగ్యంతో బాధపడుతున్న కె.రామకృష్ణకు శనివారం కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షుడు జక్కుల మల్లయ్య 25 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. టీపీసీసీ జాయింట్ సెక్రెటరీ అజీజ్ పాషా, సుబ్బరాజు, మట్టయ్య, సైదులు, నవీన్, అరుణ, ఊర్మిళ పాల్గొన్నారు.

ఆలయాలు ముస్తాబు.. రాములోరి కల్యాణానికి ఏర్పాట్లు

హుజూర్‌నగర్, చిలుకూరు : శ్రీరామనవమిని పురస్కరించుకొని హుజూర్‌నగర్ పట్టణంతో పాటు చిలుకూరు మండలంలోని రామాలయాలు ముస్తాబయ్యాయి. వాడవాడలా ఆదివారం శ్రీసీతారాముల కల్యాణం జరిపేందుకు నిర్వాహకులు, భక్తులు ఏర్పాట్లు పూర్తి చేశారు. హుజూర్‌నగర్ పట్టణంలో సీతారామ, లక్ష్మణ, ఆంజనేయస్వాముల విగ్రహాలను వ్యాపారులు అమ్మకానికి సిద్ధంగా ఉంచారు. అదేవిధంగా చిలుకూరు మండలం బేతవోలు గ్రామంలో ఆదివారం సాయంత్రం స్వామివారిని రథంపై ఊరేగించనున్నారు.



చిలుకూరులో ముస్తాబైన రామాలయం



హుజూర్‌నగర్‌లో అమ్మకానికి సిద్ధంగా ఉన్న సీతారామ, లక్ష్మణ, ఆంజనేయస్వాముల విగ్రహాలు

సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

- సీబీఐ మాజీ డైరెక్టర్ లక్ష్మీనారాయణ



మాట్లాడుతున్న సీబీఐ మాజీ డైరెక్టర్ వీవీ లక్ష్మీనారాయణ



మాట్లాడుతున్న కళాశాల చైర్మన్ పల్లా రాజేశ్వరరెడ్డి

అనంతగిరి : విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విషయ పరిజ్ఞానంతో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని సీబీఐ మాజీ డైరెక్టర్ వీవీ లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం స్థానిక అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాల వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థులు తాము ఎంచుకున్న రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచినప్పుడే ప్రస్తుత పోటీ ప్రపంచంలో గుర్తింపు లభిస్తుందన్నారు. దేశంలో, రాష్ట్రంలోనూ యువతను డ్రగ్స్ మహమ్మారి వెంటాడుతోందని అన్నారు. యువత దుర అలవాట్లకు దూరంగా ఉంటేనే ఎంచుకున్న లక్ష్యాలకు చేరుకోవచ్చని తెలిపారు. విద్యార్థులు అబ్దుల్ కలాం, ఎల్లాప్రగడ సుబ్బారావు, వరప్రసాద్, సునీత విలియమ్స్‌ల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం కళాశాల చైర్మన్ డాక్టర్ పల్లా రాజేశ్వరరెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతంలో అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాల స్థాపించి అనుభవజ్ఞులైన బోధనా సిబ్బందితో నాణ్యమైన విద్య అందిస్తున్నందుకు గర్వపడుతున్నట్లు పేర్కొన్నారు. అనంతరం ఈపామ్ సిస్టమ్స్ చైర్మన్ ఇమ్మాన్యూయేల్ గోస్లా మాట్లాడుతూ.. ఆంగ్లభాష కమ్యూనికేషన్ ద్వారా విద్యార్థులు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల సొసైటీ ట్రెజరర్ వేనేపల్లి వెంకటేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.సురేష్ కుమార్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ చిన్న ఈశ్వరయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.



కళాశాల వార్షికోత్సవానికి హాజరైన విద్యార్థులు

వక్ఫ్ బోర్డు, జమిలి ఎన్నికలపై చైతన్యం చేయాలి



మాట్లాడుతున్న బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బొలిశెట్టి కృష్ణయ్య

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : వక్ఫ్ బోర్డు, జమిలి ఎన్నికలపై బీజేపీ నాయకులు, కార్యకర్తలు ప్రజలను చైతన్యం చేయాలని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బొలిశెట్టి కృష్ణయ్య అన్నారు. శనివారం చింతలపాలెం మండలం దొండపాడులో మేళ్లచెరువు, చింతలపాలెం మండలాల బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. బీజేపీ కార్యకర్తలు తమ బూతుల్లో బీజేపీ జెండా ఎగురవేయాలని సూచించారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని, అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి, అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పార్టీ చింతలపాలెం, మేళ్లచెరువు మండలాల అధ్యక్షులు పత్తిపాటి విజయ్, గుండెబోయిన వీరబాబు, నాయకులు శీను, లింగరాజు, నరసింహారావు, మస్తాన్ రెడ్డి, నాగరాజు, రమేష్, వెంకటేశ్వర్లు, గురుస్వామి, వినోద్, గోపి, శీను, భార్గవ్, రామకృష్ణ, రాంబాబు, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ఆలయ శిఖరం పునఃప్రతిష్ఠ



హోమంలో పాల్గొన్న భక్తులు

నేరేడుచర్ల : మండలంలోని కల్లూరు గ్రామంలో గల శ్రీకోదండ రామాలయ నూతన శిఖరం, ద్వారక పాలకుల పునఃప్రతిష్ఠను శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు లక్ష్మీనారాయణ, నాగులపాటి రాఘవశర్మ వేదమంత్రోత్సవాల మధ్య సీతారామ లక్ష్మణ ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. కల్లూరు శ్రీకోదండ రామాలయం ట్రస్టు సహకారంతో హోమం జరిపారు. కార్యక్రమంలో నేరేడుచర్ల ఎస్‌ఐ రవీందర్‌నాయక్, గ్రామ కార్యదర్శి ఇంజమూరి సైదులు, గ్రామ ప్రముఖులు చలసాని శ్రీనివాస్‌రావు, కోడాలి భాస్కర్‌రావు, కోడాలి పట్టయ్య, వల్లభనేని శ్రీహరి, చలసాని మాధవరావు, కొంజేటి కరుణాకర్‌రావు, చలసాని వెంకన్న, చలసాని నాగేశ్వర్‌రావు, సిరికొండ జానకిరాములు, మేకపోతుల శ్రీనివాస్, పల్లెపంగ నాగరాజు, నందిపాటి గురువయ్య, బుడిగే రంగయ్య, బోనగిరి శ్రీనివాస్, సిరికొండ ప్రేమ్‌కుమార్, నాగరాజు, నవీన్, వెంకన్న, వెంకటాచారి, పిచ్చయ్య, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, అశోక్, భాస్కర్, కృష్ణ తదితరులు ఉన్నారు.

గురుకుల విద్యార్థులకు అవార్డులు



అవార్డులు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, ఆర్ట్ టీచర్లు

హుజూర్‌నగర్ : ముంబయికి చెందిన రంగోత్సవ్ సెలెబ్రేషన్ సంస్థ ఫిబ్రవరి నెలలో ప్రపంచ వ్యాప్తంగా వివిధ ఆర్ట్ విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో హుజూర్‌నగర్ ఎస్సీ గురుకుల విద్యార్థులకు అవార్డులు వచ్చినట్లు ప్రిన్సిపాల్ దున్న వెంకటేశ్వర్లు, ఆర్ట్ టీచర్ డాక్టర్ నాగజాను సూరేపల్లి శనివారం తెలిపారు. రంగోత్సవ్ పోటీల్లో పాల్గొన్న 15 మంది విద్యార్థులకు అవార్డులను ధ్రువీకరిస్తూ వారు ఉత్తర్వులు, ప్రశంసాపత్రాలు పంపినట్లు తెలిపారు. అవార్డులు, ప్రశంసాపత్రాలను విద్యార్థులకు అందజేశారు. అనంతరం విద్యార్థులను వారు అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్, జూనియర్ ప్రిన్సిపాల్, హౌస్ మాస్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

జీకే ఒలింపియాడ్‌లో 'తేజ' విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ చూపిన విద్యార్థులతో పాఠశాల నిర్వాహకులు

కోదాడ : సమకాలీన రాజకీయ, శాస్త్ర సాంకేతిక రంగాల్లో విద్యార్థులకు అవగాహన కల్పించడానికి న్యూఢిల్లీకి చెందిన ఎస్ఓఎఫ్ సంస్థ డిసెంబర్ నెలలో నిర్వహించిన జీకే ఒలింపియాడ్‌లో కోదాడలోని తేజ విద్యాలయానికి చెందిన పలువురు విద్యార్థులు ప్రతిభ చూపి బంగారు పతకాలు గెలుచుకున్నట్లు పాఠశాల నిర్వాహకులు తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులను శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సోమిరెడ్డి, అకడమిక్ ఇన్‌చార్జి సామ్యూల్ ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు దీక్షన్, కార్తీక్, మోక్షిత్, రిష్వంత్, భార్గవ్‌రెడ్డి, గోపిచందన, నితీష్‌రాజ్, జశ్వంత్, అఫ్నాన్, హరిహరకుమార్‌రెడ్డి మణికుమార్‌రెడ్డి పతకాలు గెలుచుకున్నారని వారు తెలిపారు.

దేశచరిత్రలో లిఖించే పథకం



కుటుంబసభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తున్న కోతి సంపత్ రెడ్డి, నాయకులు

హుజూర్‌నగర్ : తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సన్నబియ్యం పథకం దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించే పథకం అని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి అన్నారు. శనివారం హుజూర్‌నగర్ పట్టణంలోని జడ సుధాకర్ ఇంట్లో ప్రభుత్వం అందజేసిన సన్న బియ్యంతో కుటుంబ సభ్యులతో కలిసి సంపత్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సన్నబియ్యం పథకం తీసుకొచ్చిన పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి పేరు చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు బాబురావు, ఎస్.చంద్రశేఖర్, వి.కృష్ణ, సైదా మేస్త్రీ, కె.లక్ష్మణ్, రమేష్, పి.శివ, రాములు, అరుణ్, కళ్యాణ్, సుధాకర్, సుజాత, సుశీల, అపరంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

బడుగుల ఆశాజ్యోతి బాబూ జగ్జీవన్‌రామ్



కోదాడరూరల్ : జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

కోదాడరూరల్ : బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ అని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఏపూరి తిరుపతమ్మసుధీర్ అన్నారు. శనివారం కోదాడలో దళిత సంఘాల ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు. ఈసందర్భంగా జగ్జీవన్‌రామ్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమాదేవి, టీ ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ అధ్యక్షుడు చింతా బాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కంభంపాటి శ్రీనివాస్, ఎంఈఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి కత్తి వెంకటేశ్వర్లు, కందుల కోటేశ్వరరావు, నయీం, యాదగిరి, పాండు, బంగారు, తిరపయ్య, కాంతరావు తదితరులు ఉన్నారు.

తొగర్రాయిలో..

కోదాడ మండలంలోని తొగర్రాయిలో యునైటెడ్ యూత్ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు. అమరనాయిని వెంకటేశ్వరరావు, నరేందర్, యూత్ సభ్యులు ఉన్నారు.

వేపలసింగారంలో..

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని వేపలసింగారంలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల ఎస్జీటీగా ఉద్యోగం సాధించిన మీసాల మౌనికను, గ్రామీణ సీనియర్ వైద్యుడు చడపంగు కోటేశ్వరరావును సన్మానించారు. అధ్యక్షుడు రాకేష్, తరుణ్, విజయ్‌కుమార్, వినోద్, క్రాంతికుమార్ పాల్గొన్నారు.

చిలుకూరులో..

చిలుకూరు : మాజీ ఉప ప్రధాని జగ్జీవన్‌రామ్ జయంతిని శనివారం చిలుకూరులోని హరిజనవాడలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్, ఎమ్మెస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు సిద్దెల శ్రీను, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మల్లెపంగు సూరిబాబు, సీనియర్ నాయకులు అమరారపు శ్రీమన్నారాయణ, అమరారపు శ్రీను, జిల్లా శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

గ్లోబస్ స్కూల్‌లో..

చిలుకూరులోని గ్లోబస్ పాఠశాలలో జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు. కరస్పాండెంట్ సత్యనారాయణ, ప్రిన్సిపాల్ ఉపేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. బేతవోలు, జెర్రిపోతులగూడెం, నారాయణపురం, రామాపురం తదితర గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు.



హుజూర్‌నగర్ : మున్సిపల్ కార్యాలయంలో



మునగాల : మండల పరిషత్ కార్యాలయంలో..

నేరేడుచర్ల : పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంతో పాటు ప్రధాన కూడళ్లలో భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్‌రెడ్డి, బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దూళిపాల ధనుంజయనాయుడు, బీఆర్‌ఎస్ నేత రాపోలు నవీన్‌కుమార్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి, డిస్ట్రిక్ చైర్మన్ బట్టు మధు, సైదిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, నాగార్జున, వెంకన్న, మారయ్య తదితరులు ఉన్నారు.

నడిగూడెం : మండల వ్యాప్తంగా శనివారం జగ్జీవన్ రామ్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కోదాడ మార్కెట్ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ, స్థానిక ఎస్ఐ జి.అజయ్‌కుమార్, ఎమ్మెస్పీ మండల అధ్యక్షుడు మిట్టగణుపుల మోషె, ఏఎస్ఐ జగన్నాథం, నాయకులు గడ్డం మల్లేష్, పాతకొట్ల శ్రీను, రాజు, నాగరాజు, నవీన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మునగాల : మునగాల మండల పరిషత్ కార్యాలయంలో శనివారం బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రమేష్ దీనదయాళ్, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

మోతె : మండల వ్యాప్తంగా శనివారం మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు. ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాల్లో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : మాజీ ఉప ప్రధాన మంత్రి బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని శనివారం హుజూర్‌నగర్ పురపాలక సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్, అశోక్, పద్మ, సిబ్బంది పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సంఘం నాయకులు డి.శ్రీనివాసరావు, బి.గోవిందరావు, నరసింహచారి, కె.శేఖర్, వి.కృష్ణ, వై.వెంకటేశ్వర్లు, మోహన్‌రావు, కృష్ణ, సైదులు, వెంకటేశ్వర్లు, సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో..

పట్టణంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు సీహెచ్.నాగయ్య, ఎం.శరత్‌బాబు, వెంకటేశ్వర్లు, విశాఖ, కిరణ్, రామారావు, నాగరాజు, రవీందర్, బాబు పాల్గొన్నారు

మఠంపల్లి : మండల కేంద్రంలో శనివారం బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల నాయకులు నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఇరుగు ప్రభు, వీహెచ్‌పీఎస్, ఎమ్మార్పీఎస్ నాయకులు ఏసుమల్ల రాములు, దేవపంగుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండల కేంద్రంలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ బండ నర్సిరెడ్డి, మాజీ సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి, భీమపంగు సోమమ్మ, పిట్ట నవీన్, లక్ష్మీనారాయణ, బాబు, కొత్తపల్లి రవి, నకిరేకంటి రవి, హుస్సేన్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ : బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో..



నడిగూడెంలో..



హుజూర్‌నగర్‌రూరల్ : ఎస్జీటీగా ఉద్యోగం సాధించిన మౌనికను సన్మానిస్తున్న సభ్యులు



చిలుకూరులో..



నేరేడుచర్ల : మున్సిపల్ కార్యాలయంలో..



మోతెలో..



మఠంపల్లిలో..



గరిడేపల్లిలో..

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



కోదాడరూరల్ : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మార్కెట్ చైర్‌పర్సన్ తిరపతమ్మ

కోదాడరూరల్ : ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఏపూరి తిరపతమ్మసుధీర్ అన్నారు. శనివారం మండలంలోని తొగర్రాయిలో కోదాడ పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. అదేవిధంగా తమ్మరలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆర్డీఓ సూర్యానారాయణ ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమాల్లో పీఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ బుడిగం నరేష్, మున్సిపల్ మాజీ చైర్మన్ సామినేని ప్రమీల, కమతం వెంకటయ్య, ప్రభాకర్‌రావు, ఇర్ల సీతారాంరెడ్డి, అమరనాయిని వెంకటేశ్వరరావు, లిక్కి వెంకటయ్య, మదన్, సీఈఓ వెంకటేశ్వర్లు ఉన్నారు.

రోడ్డు వేశారు.. స్పీడు బ్రేకర్లు మరిచారు



మునగాలలో ప్రమాదకరంగా ఉన్న మూలమలుపు

మునగాల : మండల కేంద్రంలోని గణపవరం వెళ్లే రహదారిలో ఇటీవల 800 మీటర్ల మేర నిర్మించిన సీసీ రోడ్డు మూలమలుపుల్లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదకరంగా ఉన్నాయి. మండల కేంద్రంలోని ఎర్ర అంజిరెడ్డి ఇంటి వద్ద, మోడల్‌స్కూల్ ఎదురుగా సీసీ రోడ్డుపై స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేయలేదు. ఈ రోడ్డుపై మూడు మండలాల పరిధిలోని సుమారు 8 గ్రామాల ప్రజలు ఈ రోడ్డు గుండానే నిత్యం ప్రయాణిస్తుంటారు. దీంతో మూలమలుపుల్లో స్పీడు బ్రేకర్లు లేకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి. అంతేకాకుండా సీసీ రోడ్డు ఏ ర్పాటు పూర్తయినా రోడ్డుకు ఇరుపక్కల మా ర్జిన్‌పై మట్టి పోయకపోవడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. సంబంధిత అధి కారులు, కాంట్రాక్టర్ తక్షణమే స్పందించి స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేసి, మార్జిన్‌పై మట్టిపోయాలని బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు చింతకాయల నాగరాజు శుక్రవారం కోరారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు



పాత నేరస్తులతో మాట్లాడుతున్న సీఐ

నేరేడుచర్ల : శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హుజూర్‌నగర్ సీఐ చరమందరాజు అన్నారు. నేరేడుచర్ల, గరిడేపల్లి, పాలకీడు మండలాలకు చెందిన పాత నేరస్తులకు శనివారం నేరేడుచర్లలోని పోలీస్ స్టేషన్‌లో వివిధ చట్టాలపై ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో కేసులు నమోదై ఉన్నందున పాత నేరస్తులు ఘర్షణలకు దూరంగా ఉండాలని అన్నారు. ఆయన వెంట నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్‌నాయక్ తదితరులు ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

గరిడేపల్లి : మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో బాధితులకు ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎస్‌కె చాంద్‌మియా శనివారం అందజేశారు. కీత మల్లేశ్వరి కుటుంబానికి రూ. 65వేలు, పిడమర్తి సత్యవతి కుటుంబానికి రూ. 15,500 విలువ గల చెక్కులు అందజేసినట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కీత సోమయ్య, పాలెల్లి ముత్తయ్య, బందారు సైదులు, అంజయ్య, హుస్సేన్, రవి, సాయి, సుధాకర్, నాగయ్య, నాగరాజు, వేణు, రోశయ్య, శ్రీను, జాను, చిన్న హుస్సేన్, పాల్గొన్నారు.